# వాయిలుచీర

* శ్రీమతి భైరి చిట్టెమ్మ *

●

స్వరాజ్యం పూజ్యురాలయిన రామం అర్థాంగి. వీరి యిరువురు దాంపత్యం చూసి పురప్రజలు తెలిసినంత మట్టుక కొనియాడుతూ "పార్వతీపరమేశ్వరులమ్మా! చిలకాగోరింకలు అంటుండే వారు. వీరిరువురి సంసారంలోని పరాయి ప్రజలకు కనిపించని లోటుఒక్కటే. భార్యాభర్తలు భాగ్యవంతులే. అందమయిన వారే.

విద్యావంతులేకాని కొంత తేడావుంది. యిదే వారి సంసారాన్ని సక్రమంగా నడవకుండా తుపాను లేపింది. స్వరాజ్యం బి. ఏ. లో ఫస్టుక్లాసు వచ్చింది. రామానికి సెకెండుక్లాసు వచ్చింది, చదువుకున్న పిల్లయినా వంటపనుల్లో నేమి, సంసారంలో నేమి చక్కగా ప్రవర్తించే నిరాడంబరజీవి, నిష్కల్మషహృదయ. ఈమె యింతచక్కగా ప్రవర్తించుచున్నా రామానికి అనుమానం పోలేదు. ఆమెను పూర్తిగా పరీక్ష చేసినవరకు రామానికి అనుమానం పోదు. వీరిరువురికి ఆ ఒక్కక్లాసు ఎచ్చుతగ్గురావడమే ఆమె ఆశాసౌధాలు కూలి పోతున్నాయని ఆమె తలంచింది.

ఆరోజు పండుగ దినంలాగు స్వరాజ్యం జీవితంలో తోచింది. ఎంచేతనంటే రామం ఎప్పుడూ ఆమె సంసారంలో కాలుపెట్టిన దగ్గరనుంచి సోపలుగా పిలచి అతనుతో సహాబజారులో తీసుకొని వెళ్ళడం జరిగింది ఈ రోజు జరిగిందని సంతోషించింది. యిరువురు బజారులోనికి పోయిసంసారానికి సరిపడ్డా సామానులు కొనుక్కుంటూ బట్టలు దుకాణంగుండా పోతున్నారు. దుకాణం బయట వేలగట్ట బడిన వాయిలచీర స్వరాజ్యానికి కనబడింది.

భార్యపట్టుదల మీదరామం బట్టలు షాపులోనికి ప్రవేశించేడే కాని మాటామంతిలేకుండా అమర్చబడిన కుర్చీలో కూర్చున్నాడు. తెగవు చేసుకొని స్వరాజ్యం ఆషాహుకారితో "బయటకు వేలగట్టిన మోస్తరు "వాయిలచీర" చూపిస్తారా" అని అడిగింది.

ఖరీదుతోసహా ఆషాపుకీపరు ఆచీరను అందించేడు. చీరముట్టుకుంటే ముత్యాలురాల్తాయా అనిపిస్తుంది. ఈ చీరకట్టుకొన్న స్త్రీజన్మ ధన్యతవహించి స్వర్గసౌఖ్యాలు వేరేలేవన్నట్టు ఆమెకు అనిపించింది. చీరచేతితో నలుపుతూ భర్తవైపు మొహం త్రిప్పి "ఏమండీ చీరలు కొంటారా" అంది.

"మనం మొదట్లో చీరలు కొంటావని అనుకోకుండా బయయిలుదేరేము. యిప్పుడు మధ్యస్థంలో చేతిలో సొమ్ము ఎక్కడవుంది!" అన్నాడు ముక్తసరిగా రామం.

"వెంటనే షాహుకారు ఆమాట అందుకొని, ఫరవాలేదు బాబు మీరు తెలియునివారైతేగదా సొమ్ము వెంటనే చెల్లించడానికి" అన్నాడు.

స్వరాజ్యం షాహుకారు మాటలకు ఆనందభరితురాలై "ఏమండీ తీసుకొంటామా" అమాయకంగా అడిగింది. నిజంగా రామానికి చీరకొనడం యిష్టంలేదు. ఆమెను పరీక్షచేయడానికి బజారులోనికి తీసుకుని వచ్చేడు. యింతకీ శక్తిస్వరూపంగల స్త్రీలోతుపాతులు కనుక్కోవడానికి పురుషుడికి సాధ్యమవదు!

వెంటనే రామం కుర్చీలోంచి లేచి "నీవాచీర కట్టుకోవడం నాకు యిష్టం లేదు" అని దుకాణం దిగిపోయేడు. భార్య అతన్ని అనుసరించింది.

దారి పొడుగునా ఎవరుమాటాడు కోలేదు. యిల్లు చేరుకొని ఎవరుపనుల్లో వారు నిమగ్నులయేరు. స్వరాజ్యం వంట ముగించి సరిగా భర్తను భోజనానికి పిలిచింది. భోజనాలు సైలెంటు గానే జరిగేయి. స్వరాజ్యం యింకా వాయిలచీర తలుపు మరవలేదు. మనను ఉండ బట్టక తాముల పాకులకు

నున్నంరాని అందిస్తూ "యింతకీ ఆవాయిల చీరమీ
రుకొనదల్చుకున్నారా? లేదా? ఎల్లుండి వస్తున్న
మన పిల్ల పుట్టిన దినంనాడు ఆ చీర కట్టుకొని అం
దర్నీ పిలవాలని చాలకుతూహలంగా ఉందండీ"
అంటూ దగ్గరగా ఉన్న స్టూలుమీద కూర్చొంది.

ఆమె ఎంత నెమ్మదిగా అడిగిందో రామం అంత విసుగ్గా "అదిగో ఆసాకుతే మానమంటాను. పిల్ల పుట్టినదినంనాడు పిల్లకు ముస్తాబు చేయాలి కాని నీవు షోకు చేసుకోకూడదు. వచ్చినవారు పిల్లను చూస్తారు కాని నిన్ను చూడ్డానికి ఫలహారాలు పట్టుకొనిరారు. లేక నీవు బి. ఎ. ఫస్టుక్లాసులో వచ్చేవని కొనమంటే కొంటాను" అని జవాబు చెప్పేడు.

స్వరాజ్యం మరిజవాబు చెప్పడానికి నిశ్చయించుకోలేదు. ఓర్మిగల పిల్ల కాబట్టి తనమనస్సులో యిముడ్చుకొని ఇంతకీ నాకర్మం, నాఅదృష్టం తనలో అనుకొంది.

మరుచటి రోజు స్వరాజ్యం భర్త ఆఫీసుకు వెళ్లేసమయంలో తాను సొమ్ము పట్టుకొని బజారుకు చీరకొనడానికి సరాసరి ఆమె ఆ దుకాణంలోనికే పోయింది. వెళ్లగానే ఆమె "వాయిలచీర యివ్వండి సొమ్ము తీసుకొని" అందాషాహుకారితో. ఆమాటలకా షాహుకారు "మీకోటాలో మీ ఆయన ప్రొద్దున్నే ఆ చీర తీసుకొన్నారండి. మరో చీర యివ్వడానికి వీలులేదని" జవాబిచ్చేడు.

స్వరాజ్యానికి చీరదొరకలేదని ఒకవైపునా మొగుడు చీర కొని తనకు చూపించకపోవడం ఎందుచేతనో మరియొకవైపున బాధిస్తున్నది. నన్ను దుఃఖపెట్టాలని చూచారా లేక.....పరాయి స్త్రీలు అతనికి ఎవరు స్నేహితులుగా ఉండడం నేనింతవరకూ చూడలేదు. అయితే చీర ఏంచేసేరు?, అయినా నిజం నిలకడ మీద తేలదు. అందుచేత పిల్లపుట్టినదినం వరకు ఓపిక పట్టాలి.

ఇలాగు దారిపొడగునా అంతులేని ఆలోచనలతో స్వరాజ్యం యింటికి వచ్చింది. క్రమంగా సాయంకాలం అయింది. రామం ఆఫీసునుంచి వచ్చేరు. అతను ఏమీ ఎరగనట్టు ఊరుకొన్నాడు. ఆమె కూడ ఆ సంగతి కదపలేదు. యిరువురు తరుణానికి వేచి యున్నారు. యిరువురి తలలో యిప్పుడు బేధాభిప్రాయాలు, ఆపోహాలు తప్ప నిజంగా ఒకటీలేదు. యింతకీ ఘటన......

మర్నాడు అమ్మాయి పుట్టినదినం వచ్చింది. ఈ రోజున తనకు ఆ వాయిలచీర యిస్తాడని ఎంతో సంబర పడింది. లేని ఆనందంలో మునుగుతూ, తేలుతూ స్నేహితురాండ్రనందరిని పిలిచింది. రామం ఆరోజు సెలవు పెట్టటం తనస్నేహబృందాన్ని కూడా పిలచి యింట్లో కూర్చున్నాడు. యిల్లు చక్కగా తెల్లటి సున్నాలు వేయించపడ్డ గోడలతోను, "వెలకమ్" అనే తోరణాలు తోను అందాన్ని కలుగజేస్తుంది.

సాయంకాలం అయిదు గంట లయింది. పిల్ల చక్కగా ముస్తాబు చేయబడి కుర్చీలో కూర్చొంది. స్నేహితులు యిరుపక్షాలు వైపునా వచ్చేరు. స్వరాజ్యం అంత ముస్తాబయింది కాని పాత చీరవిడవలేదు. తనగదిలోంచి భర్తగదిలోనికి పోయి అతన్ని అక్కడకు రప్పించి, రామం వచ్చీరావడంతోనే "చదువుకున్న దానివి బుద్ధి ఉండక్కర్లేదూ! నలుగుర్లో మాటాడుతుంటే పిలిచేవు. ఏం? యిలాగే ఉన్నావు. త్వరగా చీరమార్చుకొని పిల్ల దగ్గరకు పోయి అందర్నీ ఆహ్వానించు" అనికట్టిగా మాటాడేడు.

ఆ మాటమీదట స్వరాజ్యం "నాకు చీరలు రంగువిలేవు—మంచివికూడా లేవు అంది." "తెల్ల చీర కట్టుకో అని అనిరామం అక్కడనుంచి వెళ్ళిపోయేడు.

స్వరాజ్యం యింకా తన్ను ఊరించాలని చేస్తున్నాడనుకొని తెల్ల చీరకట్టుకొని లోనికిపో

యింది. స్నేహితురాండ్రు వస్తున్నారు — పోతున్నారు. అందరికీ యింతవరకు సంతోషంగాను, సక్రమముగానే జరిపింది.

రామానికి క్లాసుమేటు విమలకూడావచ్చింది. ఈమె వచ్చిందంటే ఒక విచిత్రంవుంది. ఏవాయిల చీరయితే స్వరాజ్యం దుకాణంలో చూసిందో ఆచీరే విమల కట్టుకొని వచ్చింది. స్వరాజ్యానికి దుఃఖం పొంగిపోయింది. అనుమానాలు ఒకదాని వెంబడి ఒకటి ఆమెను వేధించేయి. విధియుతంగా ఆమెను గౌరవించి వేగంగా తనకు ఒంట్లో బాగులేదని ఆమె యింటికి సాగనంపింది. ఈమె విపరీతచర్యకు విమల ఆశ్చర్యపోయింది.

రాత్రి భోజనాలు అయేక విశ్రాంతికోసం బయట చల్లగాలిలో రామం వాలుకుర్చీలో కూర్చున్నాడు. స్వరాజ్యంకూడ చేరువనేవున్న మంచం మీద కూర్చుంది. ఆమెహృదయం పదివిధాలుగా వేధిస్తూంది. నిజమయిన సంగతి తెలిసేవరకు ఆమెకు నిద్రపట్టదు. రామానికి తిరిగి చీరసంగతి యెత్తుతుందనికూడా తెలుసు. ఇరువురు కూర్చొని కొంతకాలం గడిచేక "ఏమండీ విమలకా వాయిలచీర ఎక్కడదండీ" అని అడిగింది.

రామం కొంటెగా "నేనిచ్చేను ప్రజింటేషను క్రింద" జవాబిచ్చేడు.

"అవును ఆమె మీకు ఒకవైపు క్లాసుమేటు. మరొకవైపు......"

"అదిగో ఆ పొగరుమాటలు వద్దంటాను-నీఅనుమానాలు నీవు చచ్చినంతవరకు వదలవు. చదువుకున్నావు అందులోను ఫస్టుక్లాసులోవచ్చేవు యితేనా నీ తెలివితేటలు?" అంటూ విసుగ్గా గదిలోనికి చరచరాపోయి కాగితాలు పార్సిలుతో వున్న చీరను ఆమెమీదికి విసరి యథాప్రకారంగా కుర్చీలో కూర్చొన్నాడు.

స్వరాజ్యం విప్పిచూసేసరికి జిగజిగ మెరిసే విమల కట్టుకొన్న మోస్తరుదే, ఆమె దుకాణంలో చూసిందే గళ్ల వాయిలుచీర కనబడ్డాది. తన అనుమానాలు పటాపంచలయినాయి. తన చదువు బూడిదలోపోసిన పన్నీరయినా వాయిలచీర తగవు మా విద్యాపరిష్కారంలో "తనకే ఫస్టుక్లాసు రావలసింది సుమా" అని బోధపరచింది. తన సంసారంలో తుపాను ఆపింది.

మర్నాడు వాయిలచీర తీసుకొని కట్టుకొని భర్తను క్షమాపణను వేడింది. అతను నవ్వుతూ తను చేసే పరీక్షలో ఆమె అమాయకురాలని గుర్తించి క్షమించేడు.

రామం తిరిగి పిల్లపుట్టిన దినంనాడు "వాయిల చీర కట్టుకొంటావా" అనేసరికి స్వరాజ్యం నవ్వుతూ "తెల్లచీర కట్టుకొంటాను" జవాబుయిచ్చింది.

(ఒక ఇంగ్లీషు కథను ఆధారంచేసుకొని)

ఆయుర్వేద వైద్యనిలయం - వారి

"లూకోరియాక్యూర్"

అద్భుత కుసుమరోగనివారిణి.

స్త్రీలకు తరుచు సంభవించు శ్వేతరక్త ప్రదరరోగములకు, బహిష్టు నొప్పులకు దివ్యౌషధమని 10 సం॥ అనుభవముచే చెప్పగలుగుచున్నాము. ఇంకను దీనిని సేవించుటవలన ఇతర గర్భాశయ వ్యాధులను కూడ నిర్మూలించి వంధ్యత్వమును తొలగించును. అనేక మంది దీర్ఘరోగులకు వాడి గుణము కనుగొనబడిన ఆయుర్వేద ఔషధము.

90 మాత్రల ప్యాకెట్లు—వెల రు. 2-8-0.

ప్యాకింగు పోస్టేజి అదనము.

ఆయుర్వేద వైద్యనిలయం

రామానాయుడుపేట, మచిలీపట్నం.

అన్ని మందుల షాపులలోనూ దొరకును.